క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

డిండి : యాదవ యువజన సంఘం పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యాదవ సంఘం అధ్యక్షుడు భయ్య మల్లయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా వావిల్ల శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా నోముల సాయి, ప్రధాన కార్యదర్శిగా వావిల్ల సైదులు, సహాయ కార్యదర్శిగా నోముల కృష్ణ, కోశాధికారిగా గొడుగు మధు, సలహాదారులుగా వావిల్ల బాల్‌రాజు, కొప్పునూరి మల్లయ్య, రాసమళ్ల లింగమయ్య, ఎడ్ల శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని హట్యాతండాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శనివారం బంజారా మహిళా సొసైటీ డాక్టర్ ఆనంద్, హరిప్రియల ఆధ్వర్యంలో నోటుబుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అదే విధంగా డాక్టర్ ఆనంద్, పూర్ణిమ, సుజాతల మిత్ర బృందం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుకు తాము అండగా ఉంటామన్నారు. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాల్లోకి వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

రాం నారాయణకు నివాళి

త్రిపురారం : మండలంలోని దుగ్గెపల్లి గ్రామానికి చెందిన రాం నారాయణ 8వ వర్ధంతిని ఆయన అభిమానులు ఆ గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాం నారాయణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధూళిపాల రామచంద్రయ్య, పొలగాని పెద్ద వెంకటయ్య, వీరమల్ల మల్లేశ్, అక్కి కరుణాకర్, ఆకాశ్, పరిక సైదులు, మేకల వెంకన్న, మల్లేశ్, మొసంగి సైదులు, నర్సింగ్ నర్సీ, వెంకటమ్మ, చాంద్, బుసిరెడ్డి సైదిరెడ్డి, హనుమంతు వెంకటయ్య, ఆర్వన బోయిన రవి, జానయ్య, రాం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ బీసీలకు కేటాయించాలి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్(అవంతిపురం) కమిటీ చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలని కోరుతూ హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ వినతిపత్రం అందజేశారు. ఈ సారి మార్కెట్ కమిటీ జనరల్ మహిళకు రిజర్వ్ అయినందున బీసీ మహిళలకు అవకాశం కల్పించాలని వినతి పత్రంలో కోరారు.

విద్యుదాఘాతంతో గొర్రెలు మృతి

డిండి : మండల పరిధిలోని బొల్లనపల్లి గ్రామానికి చెందిన జక్కుల పెద జంగయ్యకు సంబంధించిన రెండు గొర్రెలు శనివారం విద్యుదాఘాతానికి గురికావడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. గ్రామ శివారులోని వ్యవసాయ పొలం చుట్టూ ఏర్పాటు చేసిన విద్యుత్ సరఫరా అవుతున్న ఇనుప కంచెకు తగలడంతో గొర్రెలు మృతి చెందాయని, వాటి విలువ దాదాపు రూ.30వేల వరకు ఉంటుందని పెద జంగయ్య తన ఆవేదనను వ్యక్తం చేశాడు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వేములపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు అన్నారు. శనివారం మండలంలోని కామేపల్లిగూడెంలో కల్లు గీత కార్మిక సంఘం జెండాను వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నరసింహా, లింగస్వామి, సైదులు, సత్తయ్య, పాపయ్య, రవి, వెంకన్న, బక్కయ్య, శ్రీను, కాశయ్య, హరిత ఉన్నారు.

చివరి ఆయకట్టుకు నీరందించాలని వినతి

వేములపల్లి(మాడుగులపల్లి) : మాడుగులపల్లి మండలంలో ఉన్న డి–40 కాల్వ చివరి ఆయకట్టు గ్రామాలకు నీరు అందించి ఆదుకోవాలని కోరుతూ డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్ నాయక్‌తో కలిసి మండల నాయకులు శనివారం నల్లగొండలో కలెక్టర్ త్రిపాఠిని, సీఈ అజయ్‌కుమార్‌ను కలిసి విన్నవించారు. వారి వెంట మండల నాయకులు, రైతులు ఉన్నారు.

కల్యాణ తలంబ్రాలపై 'ఓం నారసింహ' నామం



బియ్యపు గింజలపై ఓం నారసింహ నామాన్ని రాస్తున్న గేయవర్షిణి

మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణానికి చెందిన గేయవర్షిణి వాడపల్లి శ్రీలక్ష్మీనరసింహ స్వామి కల్యాణం సందర్భంగా 1116 బియ్యపు గింజలపై 'ఓం నారసింహ' అనే నామాన్ని రాశారు. అలాగే 7బియ్యపు గింజలపై నరసింహ స్వామి వ్రతం లిఖించి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. స్వామివారికి తలంబ్రాలను సమర్పించడానికి 17రోజుల పాటు దీక్షతో లిఖించి స్వామి వారి కల్యాణంలో ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి దంపతుల చేతుల మీదుగా ప్రధాన అర్చకులకు సమర్పించినట్లు తల్లిదండ్రులు తెలిపారు.

ఎస్సీ బాలుర హాస్టల్‌పై పట్టింపేది!

- 32ఏళ్ల నుంచి అద్దె భవనంలోనే కొనసాగుతున్న వసతిగృహం
- మౌలిక వసతులు లేక తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య
- నూతన భవనం నిర్మించాలని విద్యార్థుల వేడుకోలు



అద్దె భవనంలో కొనసాగుతున్న ఎస్సీ హాస్టల్

డిండి : మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహం 32ఏళ్ల నుంచి అద్దె భవనంలోనే కొనసాగుతోంది. సొంత భవనం లేక అద్దె భవనంలో అరకొర వసతులతో హాస్టల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటూ మెరుగైన విద్యనభ్యసించాలన్న ఆకాంక్ష నీరుగారుతోంది. మండలంలో మూడు ప్రభుత్వ వసతి గృహాలు ఉన్నాయి. వాటిలో బీసీ బాలికల వసతి గృహం, ఎస్టీ బాలుర వసతి గృహాలకు పక్కా భవనాలుండగా ఎస్సీ బాలుర వసతి గృహం మాత్రం అద్దె భవనంలోనే కొనసాగుతుంది. ఎస్సీ బాలుర హాస్టల్‌లో 65మంది విద్యార్థులుంటున్నారు. అద్దె భవనంలో ఉండటం ఇబ్బంది కరంగా ఉందని విద్యార్థులు వాపోతున్నారు. హాస్టల్‌కు నూతన పక్కా భవన నిర్మాణానికి డిండి పట్టణంలో స్థలం కేటాయించాలని పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులును సంప్రదించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ చదువుకోవాలనుకుంటున్న విద్యార్థుల సంఖ్య ప్రతి ఏటా తగ్గుముఖం పట్టింది. ఇది ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో ఎస్సీ(బాలుర)హస్టళ్లలో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గి హాస్టల్ మూతపడే అవకాశం ఉంటుందని మండల ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి హాస్టల్ నూతన భవనానికి స్థలం కేటాయించి, మండంలోని హాస్టల్లో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

స్థలం కేటాయించాలి



మండల కేంద్రంలోని ఎస్సీ (బాలుర)హాస్టల్ అద్దె భవనం శిథిలావస్థకు చేరింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరిగుతుందోనని భయాందోళన చెందుతున్నాం. పక్కా భవనానికి స్థలం కేటాయించాలి.

– టి.శివకుమార్, విద్యార్థి

ఎవరూ పట్టించుకోవడం లేదు



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ (బాలుర) హాస్టల్లో విద్యార్థులు పక్కా భవనం లేక పోవడంతో సమస్యలు ఎదుర్కొంటున్న మాట వాస్తవమే. పక్కా భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఇప్పటి వరకే పలుమార్లు ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదు.

– నాగరాజు, హాస్టల్ వార్డెన్

కుల గణన సర్వే ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

- జెడ్పీసీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి



త్రిపురారం : అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జెడ్పీసీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి

త్రిపురారం : కులగణన సర్వే ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే నిర్వహించడానికి గ్రామ పంచాయతీల మ్యాప్‌లు తయారు చేసుకోవడానికి సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయకుమారి, తహసీల్దార్ గాజుల ప్రమీలా, సూపరింటెండెంట్ దయాకర్ రెడ్డి, ఎంపీఓ సుధీర్ కుమార్, ఎఎస్ఓ దీప, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, కొడిరెక్క రాజేంద్ర కుమార్ పంచాయతీ కార్యదర్శులు తధితరులు పాల్గొన్నారు.

నిడమనూరులో సర్వేపై సమావేశం

నిడమనూరు మండల కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వేపై నిడమనూరు ఎంపీడీఓ వెంకటయ్య, తహసీల్దార్ కృష్ణయ్యలు సూపర్ వైజర్లు, ఎన్యూమనేటర్లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని, సర్వేపై నిర్లక్ష్యం చేసే వారిపై జిల్లా అధికారుల ఆదేశానుసారం కఠిన చర్యలు ఉంటాయన్నారు. నిబంధనలు పాటిస్తు సర్వే చేయాలని సూచించారు.

సర్వేకు ప్రతి కౌన్సిలర్ సహకరించాలి



మిర్యాలగూడ టౌన్ : మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ టౌన్ : ఈ నెల 6వ తేదీ నుంచి చేపట్టే సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వేకు స్థానిక కౌన్సిలర్లు అందరూ సర్వేకు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మాట్లాడారు. వార్డు సరిహద్దులు మాత్రమే చూపించేందుకు సహకరించాలని కోరారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఇద్దరు కౌన్సిలర్లు మాత్రమే సమావేశానికి హాజరై తిరిగి బహిష్కరించి వెళ్లిపోయారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, కౌన్సిలర్లు వంగాల నిరంజన్‌రెడ్డి, తిరునగరు నాగలక్ష్మీభార్గవ్, మల్లం రమేష్, బంటు రమేష్, పత్తిపాటి సంజాతనవాబు, అమృతం దుర్గాసత్యం, తలకోల సుజాత, దేవకమ్మ, కుర్ర చైతన్య, రాణి, సాధినేని శ్రవంతిశ్రీనివాస్‌రావు, మున్సిపల్ టీపీఓ సోమయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా టీఎంసీ బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో మహిళల ఆర్థికాభివృద్ధి



మహిళలకు కోడి పిల్లలు పంపిణీ చేస్తున్న డీపీఎం బెనర్జీ

త్రిపురారం : మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ (డీపీఎం) బెనర్జీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా త్రిపురారంలో స్త్రీ నిధి కార్యాలయం వద్ద పలు గ్రామాలకు చెందిన మహిళలకు పెరటి కోళ్ల పెంపకంలో కోడి పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీపీఎం బెనర్జీ మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్రిపురారం ఏపీఎం అశోక్ కుమార్ మాట్లాడుతూ.. మండలంలోని 16 గ్రామ సంఘబంధాలకు 16యూనిట్లు గ్రేడింగ్ చేసి రూ.5500 ఒక్క యూనిట్‌లో భాగంగా ఒక్క యూనిట్‌కు 50కోడి పిల్లలతో 800కోడి పిల్లలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ కుమారి, తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంఈఓ రవి నాయక్, త్రిపురారం కార్యదర్శి కొడిరెక్క రాజేంద్ర కుమార్, సీసీ దేవ్ సింగ్, హేమ, రాం దాస్, ఎంఎంఎస్ అధ్యక్షురాలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణపై హైకోర్టులో పిటిషన్

మిర్యాలగూడ : దామరచర్ల మండలం గణేష్‌పాడు వద్ద కొనసాగుతున్న పెన్నా(అంబుజా) సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు రెండోసారి చేపట్టనున్న ప్రజాభిప్రాయ సేకరణను నిలివేయాలని కోరుతూ ఇటీవల రిట్ పిటిషన్ దాఖలైంది. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం శూన్యంపాడు గ్రామానికి చెందిన నక్క శ్రీనివాస్ నవంబర్ 12న జరపనున్న ప్రజాభిప్రాయ సేకరణను నిలిపివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించాడు. కర్మాగారం ఏర్పాటు సమయంలో యాజమాన్యం ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదని పిటిషనర్ పేర్కొన్నారు. కాలుష్యాన్ని అరికట్టడంలో ఫ్యాక్టరీ విఫలమైందని, స్థానికులకు విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. సమీప గ్రామాల అభివృద్ధి కోసం విద్యా, వైద్యం ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్మిక చట్టాల అమలులో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. నక్క శ్రీనివాస్ తరుపున న్యాయవాది జివ.కరుణాకర్‌రెడ్డి తన వాదనలను వినిపించనున్నట్లు తెలిపారు. ఒక ట్రెండు రోజుల్లో పిటిషన్ షస్ న్యాయమూర్తి బెంచ్ మీదకు విచారణకు వస్తుందన్నారు.

బీసీ గర్జన సభ ఏర్పాట్ల పరిశీలన



బీసీ గర్జన సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీసీ సంఘాల నేతలు

మిర్యాలగూడ టౌన్ : రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలందరూ ఏకం కావాలని బీసీ జేఏసీ నేతలు పేర్కొన్నారు. శనివారం ఈ నెల 3న పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో నిర్వహించే బీసీ గర్జన ఏర్పాట్లను వారు పరిశీలించి మాట్లాడారు. ఈ బీసీ గర్జన సభకు శాసనమండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న, ఆర్. కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, మేకపోతుల నరేందర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నేతలు తమ్మడబోయిన అర్జున్, కోల సైదులు, తిరుమలగిరి అశోక్, జయరాజు, కోల సైదులు, బంటు సైదులు, మారం శ్రీనివాస్, బంటు సైదులు, పుపప్పాల సత్యం, కస్తూరి ప్రభాకర్, సైదులు గంగ పుత్ర, శిరసనగండ్ల ఈశ్వరాచారి, మమురెళి యాదవ్, మహేష్ గౌడ్, మురళి, నాగూషణం, జయరాజు, కందరబోయిన వీర్రాజు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

సమాజ మార్పునకు నడుంబిగించాలి

సమాజ మార్పు కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు నడుంబిగించాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్ అన్నారు. శనివారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాధికారమే దిశగా పయనిస్తూ మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో చేపట్టిన బీసీ గర్జనకు జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పులిజాల విష్ణుకుమార్, కొప్పోజు శ్రీనివాస చారి, మండలి రవికుమార్‌యాదవ్, నగేష్ యాదవ్ తదితరులున్నారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు విద్యార్థి ఎంపిక



నాగార్జునసాగర్ : అండర్ 17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు నందికొండలోని నాగార్జున ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి అనుముల నిషాల్ ఎంపికై నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు ఈనెల 17 నుంచి 21 వరకు మధ్యప్రదేశ్‌లోని నర్మదాపురంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిషాల్‌ను కళాశాల ఉపాధ్యాయ బృందం, సహచర విద్యార్థులు అభినందించారు.

విత్తనాభివృద్ధి సంస్థను నిడమనూరులోనే కొనసాగించాలి



నిడమనూరులో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

త్రిపురారం : 40 ఏళ్లుగా రైతులు సేవలు అందిస్తున్న విత్తనాభివృద్ధి సంస్థను నిడమనూరు మండల కేంద్రంలోనే కొనసాగించాలని రైతులు శనివారం రైతులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు విలేకరులతో మాట్లాడుతూ.. నిడమనూరు మండలంలో విత్తనాభివృద్ధి కేంద్రానికి 250మంది వాటాదారులుగా ఉన్న రైతులను కాదని 10 మంది రైతుల ప్రయోజనాల కోసం మండలానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న నందిపాడు గ్రామానికి కేంద్రాన్ని తరలించడం సరికా దని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరి అధికా రుల నిర్లక్ష్యం కారణంగానే నిర్వహణ భారంగా మా రిందని విమర్శించారు. జిల్లా అధికారులు, ప్రజా ప్ర తినిధులు స్పందించి నిడమనూరు సీడ్ కేంద్రాన్ని తరలించకుండా చూడాలని కోరారు. అవసరమైతే ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని ధర్నా



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జరుగుతున్న అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో స్థానిక జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అవసరం ఉన్నచోట నుంచి తీసి అవసరం లేని చోట వారి వ్యక్తిగత అవరాల కోసం అక్రమంగా డిప్యుటేషన్ చేస్తున్న జిల్లా డీఈఓను డిస్మిస్ చేయాలని కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం డిప్యుటేషన్లకు సహకరిస్తే బలమైన విద్యార్థి ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. గతంలో స్పౌజ్ విషయంలో తప్పులు జరిగాయని కొంతమంది ఉపాధ్యాయులను సస్పెండ్ చేసినట్లు చేసి వారం రోజుల్లోనే విధుల్లో తీసుకోవడంలో జరిగిన ఆంతర్య ఏమిటో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయకుంటే జిల్లా వ్యాప్త ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వీరన్న, స్వామి, కళ్యాణ్, వెంకటేష్, కిరణ్, న్యుమాన్, ప్రసన్న, కవిత, కావ నవదీప్, సాయి, జలందర్, మున్నా, వంశీ, సిరివెన్నెల, చరణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

త్రిపురారం : మండలంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల నియామకానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు త్రిపురారం తహసీల్దార్ గాజుల ప్రమీల శనివారం ఒక ప్రకటలో తెలిపారు. సత్యానారాయణ పురం–బీసీ, ఘంటారావు క్యాంపు, ఓసీ, బడాయి గడ్డ – ఎస్టీ, వస్తం తండా– ఎస్టీ, త్రిపురారం 2– బీసీ, కంపాసాగర్– ఓసీకి రిజర్వేషన్‌లుగా కెటాయించామన్నారు. దరఖాస్తును ఈ నెల 04వ తేదీ నుంచి 18వ తేదీ వరకు త్రిపురారం తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. దరఖాస్తుధారులు 10వ తరగతి ఉత్తీర్ణులై 18ఏళ్ల నుంచి 40 ఏళ్ల లోపు ఉండాలన్నారు. అకౌంట్ నెంబర్ 52122622519, ఎస్‌బీఐ, ఐఎఫ్ఎస్‌సీ, ఎస్‌బీఐ0020174, రాజీవ్ చౌక్, మిర్యాలగూడ, ఆర్‌డీఓ మిర్యాలగూడ పేరుపై రూ. 250 డీడీ తీసి దరఖాస్తుకు జతచేయాలని తెలిపారు. దరఖాస్తుదారు ఏ గ్రామ పరిధిలో నివాసం ఉంటున్నారో వారు మాత్రమే ఆ గ్రామనికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మెస్, కాస్మొటిక్ చార్జీల పెంపుపై హర్షం



మిర్యాలగూడ : సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న ఉపాధ్యాయులు



కొండమల్లేపల్లి : కృతజ్ఞతలు తెలుపుతున్న విద్యార్థినులు

మిర్యాలగూడ : ప్రభుత్వ హాస్టల్, గురుకుల విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంపై శనివారం మిర్యాలగూడ ఎస్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హ ర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటా ల కు పాలాభిషేకం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ సరిత మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు మెస్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడంతో మరింత నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం అందుతుందున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, నాగరాణి, పీడీ సునీత, పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని దేవత్‌పల్లి గేట్ సమీపంలోని గురుకుల పాఠశాల, కళాశాల(ఎస్టీ బాలికలు) విద్యార్థినులకు రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలు పెంచడంపై సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, గిరిజన శాఖ శరత్‌కుమార్‌కు వారు శనివారం కృతజ్ఞతలు తెలియజేశారు.

మాలధారులకు నిత్యాన్నదానం అభినందనీయం



హాలియా : అన్నదానంలో పాల్గొన్న మాలధారులు

హాలియా : కార్తీక మాసోత్సవం సందర్భంగా వివిధ మాలధారులకు దాతలు నిత్యాన్నదానం చేయడం అభినందనీయమని అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు, పట్టణానికి చెందిన గురుస్వామి మోహన్‌రావు అన్నారు. అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం, హనుమాన్ శక్తి జాగరణ సమితి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని సీతారామ చంద్రస్వామి, భక్తాంజనేయస్వాయి ఆలయ ప్రాంగణంలో మాలధరించిన ఆంజనేయ, అయ్యప్ప, శివ స్వాములకు దాత రేపాల వెంకన్న అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాల ధరించిన స్వాములు మధ్యాహ్నం భిక్ష కోసం ఎవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంలో అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిత్యాన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దీక్షలో ఉన్న స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయగా స్వాములు భిక్షను ఆరగించారు. ఈ కార్యక్రమంలో పూజారులు మురళి శర్మ, రమణశర్మ, వెంకటాచార్యులు, సభ్యులు మంచుకొండ శ్రీను, సత్యనారాయణ, గుర్రం ప్రభాకర్‌రెడ్డి, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ కో ఆర్డినేటర్‌గా కేఎస్ఎన్ రాజు



త్రిపురారం : మహబూబ్ నగర్ జిల్లాలోని రాచాలలో ఆదివారంనుంచి నిర్వహించే 68వ స్కూల్ గేమ్స్ సెలెక్షన్‌కు కోఆర్డినేటర్‌గా నిడమనూరు మండల కేంద్రానికి సత్యనారాయణ రాజు (కేఎస్ఎన్ రాజు) నియమితులైనట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎస్జీఎఫ్‌టీఎస్ సెక్రటరీ రామిరెడ్డి అక్టోబర్ 25న ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో కబడ్డీ అండర్–17(బాలికలు), అండర్–19(బాలురు) వివిధ జిల్లాలకు చెందిన కబడ్డీ క్రీడాకారులు పాల్గొంటారని, జాతీయ స్థాయి పోటీలకు సెలెక్షన్ నిర్వహణ ఉంటుందన్నారు. రాష్ట్రంలో మొదటి సారిగా మ్యాట్‌పై సెలక్షన్ నిర్వహిస్తున్నారని, ఎంతగానో ప్రాధాన్యత కలిగిన టోర్నీకి కో ఆర్డినేటర్‌గా వ్యవహరించే అవకాశం రావడం ఆనందంగా ఉందని సత్యనారాయణ రాజు తెలిపారు. అలాగే సెలక్షన్‌కు అండర్ – 17 (బాలికలు)కు పీడీలు వెంకటనర్సయ్య, అండర్ –19 (బాలురుకు) ప్రభాకర్‌లు అబర్జర్వర్లుగా ఉండగా మొత్తం సెలక్షన్‌కు కోఆర్డనేటర్‌గా కేఎస్ఎన్ రాజు ఉండనున్నట్లు తెలిపారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవాలి

హాలియా : విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఆదివారం హాలియా సబ్ డివిజన్ ఆవరణలో నిర్వహించనున్న వేదికలో వినియోగదారులు తమ సమస్యలను దరఖాస్తుల ద్వారా అందజేసి పరిష్కరించు కోవాలని ఏడీఈ తిరుపతయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హాలియా సబ్ డివిజన్ కార్యాలయంలో ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల నిర్వహించనున్న వేదికలో హాలియా సబ్ డివిజన్ పరిధిలోని హాలియా, నిడమనూరు, పెద్దవూర, తిరుమల గిరి(సాగర్) మండలాలతో పాటు నాగార్జున సాగర్‌కు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు లిఖిత పూర్వకంగా అధికారులకు తెలియజేసి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

మిర్యాలగూడ అర్బన్ : విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించనున్న సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో కార్యాలయ అధికారులు శనివారం ఒక ప్రకటనలో కోరారు. విద్యుత్ డివిజనల్ ఇంజనీర్(డీఈ) కార్యాలయంలో ఉదం 9:30 నుండి 12:30 గంటల వరకు పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి రాతపూర్వకంగా తీసుకువచ్చి వాటి పరిష్కారం చేసుకోవాలని కోరారు.

నిందితుడిపై చర్యలు తీసుకోవాలి

వేములపల్లి : మండలంలోని లక్ష్మీదేవిగూడెంలో గత నెల 21న గిరిజన మహిళపై అత్యాచారం చేసిన నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఆలిండియా ఇండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఘటన జరిగి ఇన్ని రోజులవుతున్నా ఇప్పటివరకు నిందితుడిపై చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిరిజన మహిళపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గిరిజన మహిళను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రాక్ష భాస్కర్, సయ్యద్ ఫారుఖ్ తదితరులు ఉన్నారు.

గుణాత్మకమైన విద్యను అందించాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ కొనమంచిలి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం, పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సక్రు నాయక్, ఉపాధ్యాయులు ఎస్‌కె. జానీపాషా, రామాంజిరెడ్డి, అశోక్ కుమార్, విజయలక్ష్మీ, భవాని పాల్గొన్నారు.



అల్వాల పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీనివాస్

ప్రజలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న కంబాలపల్లి ఆనంద్

పెద్దఅడిశర్లపల్లి : ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి ప్రజలపై కేంద్ర ప్రభుత్వం భారం మోపుతుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. శనివారం గుడిపల్లి మండలం ఘట్‌నెమళిపురం పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలపై ఉద్యమించాలన్నారు. 12ఏళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన లౌకికతత్వ వ్యతిరేఖ కార్యకలాపాలను చేపడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రుద్రాక్షి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, వెంకటరాములు, రమేష్, నాగయ్య ఉన్నారు.